క్లుప్తంగా

మాజీ ముఖ్యమంత్రి రోశయ్యకు నివాళి



రోశయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వాసవీ, వనితా క్లబ్‌ల సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలో సోమవారం వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మాజీ సీఎం రోశయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి క్లబ్ సభ్యులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వాసవీ, వనితా క్లబ్‌ల అధ్యక్షులు కొత్త లక్ష్మణ్, వీరవల్లి శ్రీలత, సభ్యులు అరుణకుమారి, శ్రీనివాస్‌రావు, నటరాజ్, గోపాలకృష్ణ, పరమేశం, పుల్లయ్య, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు

కోదాడరూరల్ : కోదాడ మండలంలోని 16 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజార్టీ ఇచ్చిన ప్రజలకు అందుకు పని చేసిన నాయకులు, కార్యకర్తలకు ఆ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, ఉపాధ్యక్షుడు ఇర్ల సీతారాంరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. మండలంలో 7560 ఓట్ల మెజార్టీ ఇచ్చి పద్మావతిరెడ్డి గెలుపులో క్రియాశీలకంగా నిలిచామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలతో పాటు ఇతర మేనిఫెస్టోలతో పాటు బీఆర్‌ఎస్ ప్రజావ్యతిరేక పాలనను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ సఫలమైందని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శివాలయంలో సామూహిక వ్రతం

నేరేడుచర్ల : కార్తీక మాసం సందర్భంగా పట్టణంలోని శివాలయంలో భక్తులు సోమవారం సామూహిక వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలను చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ఓటమితో కార్యకర్తలు అధైర్యపడొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు

మునగాల : అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ కోసం కార్యకర్తల కృషి మరువలేదని, గెలుపునకు కష్టపడ్డ ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు అని బీఆర్‌ఎస్ మండల నాయకులు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మల్లయ్యయాదవ్ గెలుపు కోసం అహర్నిషలు కృషి చేసినప్పటికీ ఓటర్లు తమ పార్టీకి వ్యతిరేక తీర్పు ఇవ్వడం బాధాకరమన్నారు. ఈ ఓటమితో కార్యకర్తలు అధైర్యపడవద్దని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలు ప్రజలకు అందేవిధంగా నిరంతరం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వానికి, కోదాడలో విజయం సాధించిన పద్మావతికి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు సంకర అజయ్‌కుమార్, తొగరు రమేష్, కందిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, వి.లింగారెడ్డి, కొంపెల్లి వీరబాబు, ఎనుగుల నాగేశ్వరరావు, షేక్ సైదా, కె.నవీన్‌రెడ్డి, గవిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నిరంకుశ పోకడలతోనే వ్యతిరేకత



మఠంపల్లిలో మాట్లాడుతున్న శివారెడ్డి

మఠంపల్లి : బీఆర్‌ఎస్ నాయకుల నిరంకుశ పోకడలతో ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని, దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ తగురీతిలో గుణపాఠం చెప్పి కాంగ్రెస్‌ను భారీ మెజార్టీతో గెలిపించారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు సాముల శివారెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆదూరి కిషోర్‌రెడ్డి, అరుణాసైదులు, కర్నె వెంకటేశ్వర్లు, బచ్చలకూరి బాబు, బుచ్చయ్య, ఎల్లారెడ్డి, గురువయ్య, చంద్రయ్య, రామిరెడ్డి, మహేష్‌గౌడ్, వీరబాబు, లింగయ్యయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో నేడు అంతరాయం

సూర్యాపేట : సూర్యాపేట పట్టణానికి మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసే ప్రధాన పైపు లైన్‌ల మరమ్మతులో భాగంగా మంగళ, బుధ వారాలు పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి తెలిపారు.

గ్రామాల్లో కాంగ్రెస్‌కే మెజార్టీ

- ప్రతి గ్రామంలోనూ పద్మావతిదే హవా



చిలుకూరు : బేతవోలులో ఓటు వేయడానికి క్యూలో నిల్చున్న మహిళలు (ఫైల్)

చిలుకూరు : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో చిలుకూరు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకే ఆధిక్యం లభించింది. మండలంలో 17 గ్రామ పంచాయతీలు ఉండగా కొమ్ముబండతండా ప్రజల ఓట్లు జెర్రిపోతులగూడెం పోలింగ్ కేంద్రంలో ఉన్నాయి. దీంతో మొత్తం 16 గ్రామాలు కాగా, అన్ని గ్రామాల్లోనూ కాంగ్రెస్ పార్టీనే లీడ్ సాధించింది. చిలుకూరులో 1661, బేతవోలులో 1666, జెర్రిపోతులగూడెంలో 704, చెన్నారిగూడెంలో 156, ఆచార్యులగూడెంలో 199, పోలేనిగూడెంలో 421, కొండాపురంలో 277, మాధవగూడెంలో 4 ఓట్లు, సీతారాంపురంలో 200, సీత్లాతండాలో 433, జానకీనగర్‌లో 219, దూదియాతండలో 315, రామాపురంలో 652, రామ్‌చంద్రానగర్‌లో 99, ఆర్లెగూడెంలో 273, నారాయణపురంలో 448 ఓట్ల చొప్పున మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ 7745 ఓట్ల మెజార్టీ సాధించింది.

వెంకట్రాంపురం మినహా..

మునగాల : అసెంబ్లీ ఎన్నిక ఫలితాల్లో మునగాల మండలంలో కాంగ్రెస్ పార్టీదే హవా కొనసాగింది. మండలంలో 22 గ్రామపంచాయతీలు ఉండగా ఒక్క వెంకట్రాంపురం గ్రామం మినహా 21 గ్రామంలో కాంగ్రెస్ మెజార్టీ సాధించింది. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ అభ్యర్థి పద్మావతి తన సమీప బీఆర్‌ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌పై 6,245 ఓట్ల ఆధిక్యం సాధించారు. మునగాలలో 1068, నేలమర్రిలో 312, జగన్నాథపురంలో 183, తాడువాయిలో 497, మాధవరంలో 220, నర్సింహులగూడెంలో 596, రేపాలలో 215, సీతానగరంలో 57, విజయరాఘవపురంలో 330, కలకోవలో 376, నారాయణగూడెంలో 29, గణపవరంలో 287 ఓట్లు, కొక్కిరేణిలో 122, తిమ్మారెడ్డిగూడెంలో 154, బరాఖత్‌గూడెంలో 516, కృష్ణానగర్‌లో 145, ముకుందాపురంలో 531, కోదండరామాపురంలో 249, ఆకుపాములలో 341, నర్సింహాపురంలో 90 ఓట్లు ఆధిక్యత కాంగ్రెస్ పార్టీ సాధించింది. కేవలం వెంకట్రాంపురంలో బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి మల్ల య్యయాదవ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతిపై కేవలం 54 ఓట్ల ఆధిక్యత సాధించారు.

అన్ని గ్రామాల్లో కాంగ్రెస్‌కే పట్టం

కోదాడరూరల్ : అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ మండలంలోని 16 గ్రామాల్లో ఓటర్లు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కోదాడ మండలంలో 1001 ఓట్ల మెజార్టీ రాగా 2023లో 7560 ఓట్ల భారీ మెజార్టీ వచ్చింది. కాంగ్రెస్‌కు 16655 ఓట్లు పడగా బీఆర్‌ఎస్‌కు కేవలం 9095 ఓట్లు మాత్రమే వచ్చాయి. అత్యధికంగా దోరకుంటలో 1431 ఓట్ల మెజార్టీ రాగా కాపుగల్లులో 1062, గుడిబండలో 1025, చిమిర్యాలలో 678, కూచిపూడిలో 641, నల్లబండగూడెంలో 619, రెడ్లకుంటలో 390, బీక్యాతండాలో 334, గణపవరంలో 238, తొగర్రాయిలో 214, ఎర్రవరంలో 185, అడ్లూరులో 174, మంగళితండాలో 172, అల్వాలపురంలో 161, కూచిపూడితండాలో 150, రామలక్ష్మీపురంలో కాంగ్రెస్ పార్టీకి 90 ఓట్ల మెజార్టీ వచ్చింది. గత ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు మండలంలో అత్యధిక మెజార్టీ ఇచ్చిన తొగర్రాయి, గణపవరం, గుడిబండలో కూడా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే ఓటర్లు మొగ్గు చూపారు.

మండలంలో కాంగ్రెస్‌దే పైచేయి

నడిగూడెం : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నడిగూడెం మండలంలో కాంగ్రెస్ పార్టీదే పైచేయి అయ్యింది. మండలంలోని 15 గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద పద్మావతిరెడ్డి తన సమీప అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్‌పై 3779 ఓట్ల మెజార్టీ సాధించారు. చాకిరాలలో 88, శ్రీరంగాపురంలో 215, నడిగూడెంలో 364, రామాపురంలో 489, ఎకలాస్‌ఖాన్‌పేటలో 226, తెల్లబల్లిలో 119, రత్నవరంలో 300, కరివిరాలలో 130, చెన్నకేశ్వాపురంలో 155, బృందావనపురంలో 133, వేణుగోపాలపురంలో 284, సిరిపురంలో 491, నారాయణపురంలో 166, వల్లాపురంలో 719 ఓట్లు కాంగ్రెస్ పార్టీ సాధించింది.

5532 ఓట్ల మెజార్టీ

మోతె : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మోతె మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నలమాద పద్మావతికి అత్యధికంగా ఓట్లు వేసి ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించారు. మండలంలోని 29 గ్రామ పంచాయతీల్లో 26 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్‌కు మెజార్టీ రాగా 3 గ్రామ పంచాయతీల్లో మాత్రమే బీఆర్‌ఎస్ పార్టీ మెజార్టీ సాధించింది. మండలంలో కాంగ్రెస్ పార్టీకి 17,691, బీఆర్‌ఎస్‌కు 12,150 ఓట్లు రాగా, కాంగ్రెస్‌కు 5532 ఓట్ల మెజార్టీ వచ్చింది.

కాంగ్రెస్‌కు 4697 ఓట్ల ఆధిక్యం

అనంతగిరి : అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధిక్యం సాధించింది. మండలంలో 19 గ్రామపంచాయతీలు 23 గ్రామాలు ఉండగా అనంతగిరిలో 543, అమీనాబాద్‌లో 463, కిష్టాపురంలో 150, పాలారం(రంగయ్యగూడెం)లో 122, పాలారంతండాలో 163, చనుపల్లిలో 24, త్రిపురవరంలో 287, యసంతాపురం(తెల్లబండ తండా)లో 262, వాయిలసింగారంలో 386, కొత్తగోల్‌తండాలో 215, పాతగోల్‌తండా(వీఆట్యాతండా)లో 191, వెంకట్రామాపురంలో 463, ఖానాపురం(అజ్మీరాతండా)లో 229, బొజ్జగూడెంతండాలో 142, శాంతినగర్‌లో 114, మొగలాయికోటలో 414, లకారంలో 80, గోండ్రియాలలో 395, కొత్తగూడెంలో 54 ఓట్ల మెజార్టీ కాంగ్రెస్‌కు వచ్చింది. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పద్మావతిరెడ్డి 4697 ఓట్ల ఆధిక్యతను సాధించారు.

కాంగ్రెస్‌కు అప్పన్నగూడెంలో 90, కూడలిలో 154, ఉర్లుగొండలో 514, తుమ్మగూడెంలో 165, నర్సింహాపురంలో 405, కరక్కాయలగూడెంలో 24, నేరడవాయిలో 39, గోపతండాలో 390, అన్నారిగూడెం 136, విభళాపురంలో 201, బోడబండ్లగూడెంలో 35, రాంపురంతండాలో 375, నాగయ్యగూడెంలో 88, బుర్కచర్లలో 373, గోల్‌తండాలో 204, సిరికొండలో 388, లాల్‌తండాలో 151, బీక్యాతండాలో 86, నామవరంలో 650, రాఘవాపురంలో 233, రాఘవాపురం స్టేజీలో 160, మోతెలో 289, హుస్సేన్‌బాద్‌లో 106, తుమ్మలపల్లిలో 125, మామిళ్లగూడెంలో 204, కొత్తగూడెంలో 121 ఓట్ల మెజార్టీ రాగా బీఆర్‌ఎస్‌కు రావిపహాడ్‌లో 64, సర్వారంలో 78, భళ్లతండాలో 47 ఓట్ల మెజార్టీ వచ్చింది.

గెలుపోటములపై పోస్టుమార్టం

- పరాజయంపై అధికార పార్టీలో అంతర్మథనం
- మెజార్టీపై కాంగ్రెస్ లెక్కలు
- మల్లయ్యయాదవ్ ఓటమిలో కోదాడ పట్టణవాసుల ఓట్లు కీలకం



కోదాడ: అసెంబ్లీ ఎన్నికల్లో కోదాడ నియోజకవర్గంలో గెలుపోటములపై రాజకీయ పార్టీలు పోస్టుమార్టం ప్రారంభించాయి. ఓడిన వారు కారణాలను విశ్లేషించుకుంటుండగా గెలిచినవారు మాత్రం వచ్చిన మెజార్టీపై లెక్కలు వేసుకుంటున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా కోదాడ పట్టణంతో పాటు ఆరు మండలాల్లో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ సాధించడంపై అధికార పార్టీ లోతుగా విశ్లేషించుకుంటోంది. నియోజకవర్గంలో వివిధ పథకాల లబ్ధిదారులు 1,40,000 వేల మంది ఉన్నారని వీరిలో సగం మంది తమకు ఓటు వేసినా మెజార్టీ ఇంత తక్కువ వచ్చేది కాదని వారు చెబుతున్నారు.

భారీగా దెబ్బతీసిన పట్టణ ఓటర్లు..

బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్లయ్యయాదవ్ ఓటమిలో కోదాడ పట్టణ ఓటర్లు కీలకంగా వ్యవహరించారు. పట్టణంలో 40,096 ఓట్లు పోల్ కాగా కాంగ్రెస్‌కు 30,666, బీఆర్‌ఎస్‌కు 9,430 ఓట్లు వచ్చాయి. పోలైన ఓట్లలో 70 శాతం ఓట్లు కాంగ్రెస్‌కు పడడం గమనించదగ్గ విషయం. దీనికి ప్రధాన కారణం మట్టి విషయంలో అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి టోకెన్లు పెట్టడం, పోలీస్ వ్యవహారాల్లో సదరు ప్రజాప్రతినిధి మితిమీరిన జోక్యం, అధికార పార్టీ కోదాడ మున్సిపల్ చైర్‌పర్సన్‌కు ఎమ్మెల్యేకు పొసగక పోవడంతో అభివృద్ధి కుంటుపడడం, మున్సిపాలిటీ ఉద్యోగాల్లో అధికార పార్టీ నేతల వసూళ్లు వంటి కారణాలు బీఆర్‌ఎస్‌పై వ్యతిరేకత పెరగడానికి కారణమైనట్లు ఆ పార్టీ నాయకులే పేర్కొంటున్నారు. ఎన్నికల ముందు రోజు కాంగ్రెస్ పార్టీ ఓటర్ల వద్దకు వెళ్లగా, అధికార పార్టీ మాత్రం చివరి నిమిషంలో తమ వద్ద ఆర్థిక వనరులు లేవని స్వయంగా అభ్యర్థి విలేకరుల సమావేశం పెట్టి చెప్పి చేతులెత్తేయడం తీవ్ర నష్టం కలిగించిందని అంటున్నారు.

పుట్టి ముంచిన అసమ్మతి..

కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యతో నియోజకవర్గంలోని బీఆర్‌ఎస్‌కు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు విభేదించారు. వారితో మాట్లాడడానికి కూడా ఆయన ప్రయత్నించకపోవడం వంటి అంశాలు కూడా నష్టం కలిగించినట్లు విశ్లేషకులు అంటున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నలుగురు ఎంపీపీలు, ఆరుగురు జెడ్పీటీసీలతో పాటు 8 మంది మున్సిపల్ కౌన్సిలర్లు బీఆర్‌ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం తీవ్ర నష్టం కలిగించింది. గ్రామాల్లో క్యాడర్‌ను సమన్వయం చేసే నాయకుడే లేకపోవడంతో అది పోల్ మేనేజ్‌మెంట్‌పై తీవ్ర ప్రభావం చూపిందని వారు అంటున్నారు.

ఎదురుతిరిగిన ఎత్తుగడ..

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ కోదాడ, హుజూర్‌నగర్ అభ్యర్థులపై కరపత్రాలను తీయడం దానికి ప్రతిగా కాంగ్రెస్ నాయకులు కూడా కరపత్రం తీసి గ్రామగ్రామాన పంచి పెట్టారు. దీంతో బీఆర్‌ఎస్ ఎత్తుగడ వారికే ఎదరు తిరిగిందని పలువురు అంటున్నారు.

చక్రం తిప్పిన చందర్‌రావు..

మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ నాయకుడు వేనేపల్లి చందర్‌రావు కాంగ్రెస్‌లో చేరడమే కాకుండా పార్టీ విజయం కోసం తీవ్రంగా కృషి చేయడం కలిసొచ్చింది. 40 సంవత్సరాలుగా కోదాడలో టీడీపీ, బీఆర్‌ఎస్ నాయకులతో తనకు ఉన్న సంబంధాలతో పలువురు నేతలను కాంగ్రెస్ వైపు తిప్పడంతో మేలు కలిగిందటున్నారు.

శ్రీకాంతాచారి వర్ధంతి

అర్వపల్లి : తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి 14వ వర్ధంతిని ఆదివారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ జేఏసీ–ఓయూ జేఏసీ చైర్మన్ నోముల వంశీయాదవ్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు వేల్పుల రమేష్, మేకల రాంబాబు, బింగి శ్రీకాంత్, బైరబోయిన సైదులు, మహరాజు, అలువాల వెంకటస్వామి, ఎం.స్వరాజ్యం, పులిచర్ల నరహరి, కనుకు మహేష్, కుంభం రాజు, ఎం.సురేష్, కోటి ప్రసాద్, కనుకు రేణుక, సాయిని మణి, రాంగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ల్యూక్ బోధనలు భవిష్యత్ తరాలకు ఆదర్శం

భానుపురి : పాస్టర్ ల్యూక్ బోధనలు భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని సూర్యాపేట బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ ఎం.ప్రభుదాస్ అన్నారు. దివంగత పాస్టర్ ల్యూక్ 50వ సంవత్సరికం సందర్భంగా సూర్యాపేట జనరల్ ఆస్పత్రిలో రోగులు, సహాయకులకు సోమవారం అల్పాహారం, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ మైనార్టీ మున్సిపల్ కోఆప్షన్ మెంబర్ స్వరూపారాణి, పాస్టర్ ప్రవీణ్ కుమార్, నోయల్, సందీప్, సంస్థ నిర్వాహకులు మదనాచారి, శ్రీరంగం రాము పాల్గొన్నారు.

కాంగ్రెస్ విజయంపై నాయకుల హర్షం



నేరేడుచర్లలో ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

చిలుకూరు : రాష్ట్రంలో, కోదాడలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం పట్ల సోమవారం ఆ పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కీత వెంకటేశ్వర్లు, పిండ్రాతి హనుమంతరావులతో పాటు కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సోమవారం చిలుకూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య, జెడ్పీటీసీ బొలిశెట్టి శిరీషానాగేంద్రబాబులు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్, సీపీఐ, టీడీపీ జిల్లా, మండల నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మొక్కులు చెల్లించుకున్న కాంగ్రెస్ నాయకులు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, హుజూర్‌నగర్, కోదాడ ఎమ్మెల్యేలుగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతిలు గెలవడంతో చింతలపాలెం మండలంలోని దొండపాడులోని శివాలయంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యాక్షుడు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కుమార్తెలు ప్రీతి, గంగోత్రిలు శివాలయంలో నూటొక్క ప్రదక్షిణలు చేసి నూటొక్క కొబ్బరికాయలు కొట్టారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొండారెడ్డి, వెంకయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

హుజూర్‌నగర్ : ఎమ్మెల్యేగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి విజయఢంకా మోగించడంతో సోమవారం పట్టణంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. టీఎస్‌టీయూసీ నాయకుడు రోషపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు మతోన్మాద బీజేపీ, అవినీతి బీఆర్‌ఎస్ పాలనకి వ్యతిరేకంగా ప్రజలు ఇచ్చిన తీర్పు అని అన్నారు.

కాంగ్రెస్ మెరుగైన పాలన అందిస్తుంది

హుజూర్‌నగర్‌రూరల్ : రాష్ట్ర ప్రజలకు ఆరు గ్యారంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ మెరుగైన పాలన అందిస్తుందని సర్పంచ్ శాసనాల నాగసైదయ్య అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని, నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలవాలని యూత్ కాంగ్రెస్ నాయకుడు చీకూరి సతీష్ కోరుకున్న కోరిక నెరవేరడంతో సోమవారం మండలంలోని గోపాలపురంలో గల శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో సర్పంచ్‌తో కలిసి 101 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్యగౌడ్, పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఎలిశెట్టి బ్రహ్మం, చీకూరి రామయ్య, అంజయ్య, నాగసైదులు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌రూరల్ : ఆలయంలో మొక్కులు చెల్లించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

నేరేడుచర్లలో ర్యాలీ

నేరేడుచర్ల : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడంతో సోమవారం నేరేడుచర్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు ప్రధాన విధుల్లో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకటరెడ్డి మాట్లాడుతూ నియంతపాలనకు చరమగీతం పాడి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, కౌన్సిలర్లు ప్రకాశ్, నాగయ్య, సుగుణ, సీపీఐ నాయకులు ధనుంజయనాయుడు, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, సత్యం, లక్ష్మి ఉన్నారు.

గరిడేపల్లి : కాంగ్రెస్ అత్యధిక స్థానాల్లో విజయఢంకా మోగించిన సందర్భంగా సోమవారం మండలంలోని మంగాపురంలో శ్రీఆంజనేయస్వామి ఆలయంలో కాంగ్రెస్ నాయకులు 101 కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీటీసీ బల్దూరి సందీప్, పెరబోయిన వెంకటేశ్వర్లు, బత్తిని అంజయ్య, కత్తి సైదులు, యల్లావుల యలమంచయ్య, నాగరాజు, పాలెల్లి నాగయ్య, బండి నాగరాజు, బత్తిని గోవింద్, బత్తిని అశోక్‌గౌడ్, అనిల్, సంతు, సాయి, గోపి, ఉదయ్, రాకేష్ పాల్గొన్నారు.

నడిగూడెం : నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పద్మావతిరెడ్డి భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీను, ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు పందిరి వెంకటరెడ్డి, నాయకులు విజయ్, దినేష్ పాల్గొన్నారు.



నడిగూడెంలో..



చిలుకూరులో..

ఆకాశంలో మబ్బులు.. రైతుల్లో గుబులు

- రోడ్లపై, కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యం తడుస్తుందేమోనని ఆందోళన
- కోత దశలో 18 వేల ఎకరాల వరి పంట



హుజూర్‌నగర్ సమీపాన వరి పంట కోస్తున్న మిషన్



హుజూర్‌నగర్ పరిధిలో ధాన్యం తడవకుండా పట్టా కప్పుతున్న మహిళా రైతు

హుజూర్‌నగర్ : బంగాళాఖాతంలో ఏర్పడ్డ మిగ్‌జాం తుఫాన్ ప్రభావంతో ఆకాశంలో మబ్బులు పడుతుండటంతో రైతుల గుండెల్లో గుబులు మొదలైంది. నియోజకవర్గ వ్యాప్తంగా గత రెండు రోజులుగా ఆకాశం మేఘావృతం కావడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వర్షం కురిస్తే చేతికి వచ్చిన పంట ఎక్కడ తడిసి పాడవుతుందోనని భయపడుతున్నారు.

రోడ్లపైనే ధాన్యం కుప్పలు..

నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 1.18 లక్షల ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ప్రస్తుతం వరి పంట కోతదశకు చేరుకోగా, సగానికి పైగా కోతలు పూర్తయ్యాయి. మరికొన్ని చోట్ల కోసిన వరి పడుగులు నేలపైనే ఉన్నాయి. మిషన్‌తో వరి కోసిన రైతులు ఆ ధాన్యాన్ని కల్లాల్లో, రోడ్లపైన, తదితర చోట్ల ఆరబెడుతున్నారు. ఇంకా దాదాపు 18 వేల ఎకరాల్లో వరి పంట కోయాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆకాశంలో ఏర్పడ్డ మేఘాలను చూసి రైతులు భయపడుతున్నారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకుండా వర్షార్పణం అవుతుందేమోనని రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వానకు చేనుపై వరి గింజలు నేల రాలిపోతాయేమోనని భయాందోళన చెందుతున్నారు. పలువురు రైతులు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యానికి పట్టాలు కప్పుతున్నారు. మరి కొంతమంది రైతులు ధాన్యం తడిసి రంగు మారుతుదేమోనని వాటిని బస్తాల్లోకి ఎత్తి ఇంటికి తరలించే పనిలో నిమగ్నమయ్యారు.

పత్తి రైతుకు నష్టం

మేళ్లచెరువు : మండలంలో సోమవారం కురిసిన వాన జల్లులకు అన్నదాత వెన్నులో వణుకు పుడుతోంది. మండలంలో కురుస్తున్న వర్షంతో కొన్ని చోట్ల వరి పంట నేలకు ఒరిగింది. పలు చోట్ల కల్లాల్లో ధాన్యాన్ని ఆరబెట్టే పనిలో రైతులు నిమగ్నమయ్యారు. ఈ సమయంలో కురుస్తున్న వానలు రైతన్నకు తీవ్ర నష్టాన్ని మిగులుస్తున్నాయి. మండలంలో ఎక్కువ భాగం వరితో పాటు పత్తి కూడా సాగు చేశారు. ప్రస్తుతం రైతులు పత్తి తీస్తున్నారు. దీంతో పత్తి రైతులు పంట చేతికి రాక ఇబ్బందులు పడుతున్నారు. ఇలాగే మరో రెండు మూడు రోజులు వానలు ఉంటే రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పేర్కొంటున్నారు.

గరిడేపల్లి మండలంలో చిరుజల్లులు

గరిడేపల్లి : తుఫాన్ ప్రభావంతో మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం చిరుజల్లులు పడ్డాయి. వాతావరణం చల్లబడింది. ఈదురు గాలులు వీస్తున్నాయి.

ధాన్యం తడవకుండా అప్రమత్తం

నడిగూడెం : మిగ్ జాం తుఫాన్ ప్రభావంతో మండల వ్యాప్తంగా సోమవారం వాతావరణం చల్ల బడింది. ఈదురుగాలులు, సాయంత్రం నుంచి చిరు జల్లులతో కూడిన వర్షం కురిసింది. దీంతో మండలంలోని పలు చోట్ల కల్లాల వద్ద ఉన్న ధాన్యం తడవకుండా రైతులు పట్టాలు కప్పి రక్షించుకున్నారు.



మేళ్లచెరువులో ధాన్యం తడవకుండా పట్టాలు కప్పిన రైతులు



నడిగూడెంలో..

దాతల సహకారంతో అన్నదానం



మునగాల : అయ్యప్ప మాలధారులకు భోజనం వడ్డిస్తున్న దాతలు, నిర్వాహకులు



కోదాడరూరల్ : అయ్యప్ప సన్నిధానంలో..

మునగాల : మునగాల మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మాలధారులకు అన్నదానం చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి తెలిపారు. ఈ అన్నదానానికి మునగాల మండల కేంద్రానికి చెందిన రచ్చా శ్రీనివాస్ –వెంకటరమణ, వంగాల అనిల్‌కుమార్ –శిరీష దంపతులు, బత్తిని నాగరాజు –పిచ్చమ్మ, ముకుందాపురం గ్రామానికి చెందిన కట్ల శ్రీనివాసరావు –నాగమణి దంపతులు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు వల్లోజు వెంకన్న, తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, రచ్చా శ్రీనివాస్, గాయం శ్రీనివాసరెడ్డి, అక్కినేపల్లి శ్రీనివాస్, జల్లా రాంబాబు, జెల్లా పెద్ద వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో..

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని హుజూర్‌నగర్ రోడ్‌లో గల గాలి రమేష్‌నాయుడు అయ్యప్ప సన్నిధానంలో మాలధారులకు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని సోమవారం దాతలు స్వామి కృష్ణ–రజిని దంపతులు, అనుమోలు సతీష్ కుటుంబసభ్యులు ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో 450 మంది మాలధారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు గాలి శ్రీనివాస్‌నాయుడు, బర్మావత్ సీతారాం సింగ్, గడ్డం సూర్యారెడ్డి, పట్టా నాగరాజు, రంగా తదితరులు ఉన్నారు.

తుంగతుర్తి ప్రజలకు రుణపడి ఉంటాం

అర్వపల్లి : తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అఖండ మెజార్టీతో గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటామని డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచారి అన్నారు. సోమవారం స్థానిక శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం మాట్లాడారు.

ఎమ్మార్సీకి చేరిన పార్ట్‌-2 పాఠ్యపుస్తకాలు

అర్వపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు పార్ట్‌-2 పాఠ్య పుస్తకాలు వచ్చేశాయి. పాఠశాలల పునఃప్రారంభం సమయంలో పార్ట్‌-1 పాఠ్యపుస్తకాలు వచ్చాయి. అయితే ప్రస్తుతం పాఠశాలల్లో పార్ట్‌-2లో ఉన్న పాఠ్యాంశాలు మొదలవుతున్నాయి. దీంతో మండలంలోని 34 ప్రభుత్వ పాఠశాలలకు గాను 2,727 పార్ట్‌-2 పాఠ్యపుస్తకాలు జిల్లా నుంచి స్థానిక ఎమ్మార్సీకి సోమవారం వచ్చాయి. దీంతో మండల విద్యాశాఖ అధికారులు ఈ పార్ట్ -2 పాఠ్య పుస్తకాలను గ్రామాల వారీగా పాఠశాలలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. హెచ్‌ఎంలు వెంటనే పార్ట్‌-2 పుస్తకాలను తీసుకెళ్లాలని ఎంఈఓ బి.బాలునాయక్ కోరారు.